



## నెహ్రూ ఇచ్చిన మెడల్

భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు రఫీ పాటంటే చెవి కోసుకునేంత ఇష్టం. మహాత్మాగాంధీ హత్యకు గురైన తర్వాత బాపూజీకి నివాళిగా రాజేందర్ కృష్ణ అనే రచయిత 'సునో సునో యే దునియావాలో బాపూజీ కీ అమర్ కహానీ' గీతం రాశాడు. దానిని రఫీ మార్దవంగా ఆలపించాడు. ఆ పాటకు నెహ్రూ మంత్రముగ్ధుడయ్యాడట. తన ఇంట్లో ఓ కచేరీ నిర్వహించి మళ్లీ ఈ పాట అడిగి పాడించుకున్నాడట. 1948 ఆగస్టు 15న స్వతంత్ర భారతం తొలి వార్షికోత్సవం జరుపుకొంటున్న సందర్భంగా మరోసారి రఫీ ఆ గీతాన్ని ఆలపించాడు. ఆ సందర్భంగా నెహ్రూ బహూకరించిన మెడల్‌ను రఫీ అపురూపంగా దాచుకున్నాడట.

అతని భుజంపై వాలింది. వెనక్కి తిరిగి చూశాడు రఫీ. 'సినిమాలో పాడతావా? నేను నీకు అవకాశం ఇస్తాను' అన్నాడు ఆ చెయ్యేసిన వ్యక్తి. రఫీ దగ్గర చిరునామా తీసుకొని వెళ్లిపోయాడు. ఆయన మరెవరో కాదు.. బాలీవుడ్ సంగీత దర్శకుడు శ్యామ్‌సుందర్.

మూడేండ్లు గడిచాయి. 1942లో శ్యామ్‌సుందర్ నుంచి రఫీకి పిలుపు వచ్చింది. ఆయన సంగీత సారథ్యం వహించిన పంజాబీ చిత్రం 'గుల్ బలోజ్' సినిమాలో రఫీతో ఓ పాట పాడించాడు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు. మరో రెండేండ్లు గడిచాయి. హిందీ సినిమా అంతా ముంబయిలో ఉంటే.. రఫీ లాహోర్‌లో ఉండటం

## గురు పుత్రులకు వందనం

సినీరంగంలో అభద్రతా భావం ఎక్కువ. ఎవరైనా కొత్త నటుడు వచ్చినా, గాయకుడు వచ్చినా.. అప్పటి వరకు రాజ్యమేలుతున్న వారిలో తెలియని దిగులు మొదలవుతుంది. వారిని తొక్కేసేందుకు తెరచాటు ప్రయత్నాలు జరుగుతుంటాయి. రఫీ మాత్రం కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించేవాడు. సింగర్ హేమంత్‌కుమార్ బాలీవుడ్‌లో పాగా వేయడానికి మూల కారణం ఆయనే! రఫీకి హేమంత్ వీరాభిమాని. పుస్తకాల్లో పేజీ పేజీలో తన అభిమాన గాయకుడి పేరు రాసుకొని మురిసిపోయేవాడు. ఓ స్నేహితుడు హేమంత్‌ను వెంటపెట్టుకొని వెళ్లి రఫీకి పరిచయం చేశాడు. బాగా పాడతాడని చెప్పాడు. హేమంత్‌ను తన ఇంట్లోనే ఉంచుకున్నాడు రఫీ. తనతోపాటు రికార్డింగ్స్‌కు తీసుకెళ్లేవాడు. పాటలో మెలకువలు నేర్పేవాడు. తర్వాతి కాలంలో హేమంత్ కుమార్ వర్సటైల్ సింగర్‌గా పేరు సంపాదించుకున్నాడు. రఫీ పోయిన కొన్నాళ్లకు లండన్‌లో హేమంత్ ఓ కచేరీ నిర్వహిస్తున్నాడు. ఆ కార్యక్రమానికి లండన్‌లో ఉంటున్న రఫీ కొడుకులు ఇద్దరు హాజరయ్యారు. వాళ్లు వచ్చారన్న విషయం తెలుసుకున్న హేమంత్.. ఆ ఇద్దరినీ వేదికపైకి పిలిచి, పూలహారాలు వేసి, పాదాభివందనం చేశాడు. 'మీ కళ్లముందు పెరిగిన మాకు అభివాదం చేయడం ఏంటి?' అని వాళ్లు అడ్డగించబోతే.. 'గురు పుత్రులు.. నాకు గురుతుల్యులు' అన్నాడట హేమంత్. ఈ సన్నివేశంలో హేమంత్ ఔన్నత్యం కనిపిస్తుంది. అతణ్ని అంతగా ఆదరించిన రఫీ గొప్పదనమూ ప్రస్ఫుటమవుతుంది.

నుంచి లాహోర్‌కు మకాం మార్చాడు. అక్కడి ఓ బజార్‌లో సెలూన్ పెట్టుకున్నాడు. లాహోర్ వీధులు హిందుస్థానీ సంగీతానికి కాణాచిగా అలరారుతున్న రోజులవి. ఉస్తాద్ బడే గులాం అలీఖాన్, వహీద్ ఖాన్, పండిత్ జీవన్‌లాల్ మట్టూ, ఫిరోజ్ నిజామీ లాంటి సంగీత విద్వాంసులతో స్వరపారిజాతంలా పరిమళించేది ఆ నగరం. అప్పటికే రఫీలోని గాయకుణ్ని నిశితంగా పరిశీలించాడు అబ్దుల్ హమీద్. రఫీ పెద్దన్నయ్య స్నేహితుడు అతను. ఈ బాలగాయకుణ్ని ఆ సంగీత విద్వాంసులకు పరిచయం చేసింది హమీదే! ఆ మహామహుల దగ్గర శాస్త్రీయ సంగీతం అభ్యసించాడు. రాగాలపై పట్టు సాధించాడు. గీతాలను అలవోకగా పాడటం అలవర్చుకున్నాడు. రోజులు సాదాసీదాగా గడిచిపోతున్నాయి. అనుకోని అదృష్టం ఓ రోజు రఫీని పలకరించింది. అప్పటికప్పుడు అందలం ఎక్కించకున్నా..




రఫీని గుర్తుపెట్టుకొని మరీ అవకాశం ఇప్పించగలిగింది.

లాహోర్‌లో ఓ రోజు కేఎల్ సైగల్ సంగీత విభావరి ఏర్పాటు చేశారు. ముంబయి నుంచి సైగల్ అక్కడికి చేరుకున్నాడు. కచేరీ రెండు గంటల్లో మొదలు అవుతుందనగా కరెంటు పోయింది. అప్పటికే.. కాన్సర్ట్ జరిగే ప్రాంగణమంతా జనంతో కిటకిటలాడుతున్నది. ఆ జనంలో కేఎల్ సైగల్‌ను ప్రత్యక్షంగా చూస్తే చాలు అనుకున్న రఫీ కూడా ఉన్నాడు. ఎప్పుడెప్పుడు సైగల్ సాబ్ వస్తాడా అని ఆత్రుతగా ఎదురుచూస్తున్నాడు. కరెంటు వచ్చిందన్న సిగ్నల్ ఇస్తే గానీ సైగల్ అక్కడికి రాడు. జనంలో గగ్గోలు మొదలైంది. రఫీ దగ్గరే ఉన్న హమీద్‌కు ఐడియా తట్టింది. వేదిక దగ్గరికి వెళ్లి.. 'నా స్నేహితుడి తమ్ముడు అద్భుతంగా పాడతాడు. సైగల్ సాబ్ వచ్చే దాకా.. అతణ్ని పాడనివ్వండి. ప్రజలు కూడా నెమ్మదిస్తారు' అన్నాడు. నిర్వాహకులకు ఇదేదో బాగుందే అనిపించింది. రఫీని వేదిక పైకి రమ్మన్నారు. ఆ యువగాయకుడు గొంతెత్తాడు. అంతా నిశ్శబ్దం. అప్పటి వరకూ ఎప్పుడూ వినని మాధుర్యం చెవిసోకే సరికి అందరిలోనూ ఏదో తన్మయత్వం పూనింది. పావుగంట గడిచింది. అరగంట దాటింది. గంట అయిపోయింది. కరెంటు రాలేదు... సైగల్ హోటల్ గదిలోనే ఉన్నాడు. రఫీ గాత్రం మాత్రం లాహోర్ గాలిలో హోరుమని వీచింది. మరో గంటకు కరెంటు వచ్చింది. కాసేపటికి సైగల్ వచ్చాడు. రఫీ వేదిక దిగి వెళ్లిపోయాడు. సైగల్ పాటలను వింటూ పరవశించిపోతున్నాడు. వెనక నుంచి ఓ చెయ్యి

## షమ్మీ ఫిదా..

షమ్మీ తన సినిమా పాటలు తన సమక్షంలోనే రికార్డింగ్ చేయాలని పట్టు పట్టేవాడు. ప్రతి రికార్డింగ్‌కు వెళ్లేవాడు. 'యాన్ ఈవెనింగ్ ఇన్ పారిస్' సినిమాలోని 'ఆస్మాన్ సే ఆయా పరిస్తా' పాట రికార్డింగ్ సమయంలో షమ్మీ విదేశాల్లో ఉన్నాడు. డేట్స్ కుదరకపోవడంతో ఆయన లేకుండానే పాట రికార్డింగ్ చేసేశారు. విషయం తెలిసిన షమ్మీ అగ్గి మీద గుగ్గిలం అవుతూ సంగీత దర్శకులు శంకర్-జైకిషన్‌లపై మండిపడ్డాడు. అయితే పాట విన్న తర్వాత షమ్మీ అమాంతంగా చల్లబడ్డాడు. రఫీ దగ్గరకు వెళ్లి 'నేను ఏ పదానికి ఎలా స్పందిస్తానో అచ్చంగా అలా ఎలా పాడార'ని ఆశ్చర్యంగా ప్రశ్నించాడు. అందుకు రఫీ సాబ్ సమాధానం చిరునవ్వే.

'కాశ్మీర్ కీ కలీ' సినిమాలోని 'తారీఫ్ కరూ క్యా ఉసికీ..' పాట రికార్డింగ్ సమయంలో వింత అనుభవం ఎదురైంది. పాటలో కాస్త అల్లరి పాళ్లు పెరగాలంటే చివర్లో ఏదైనా మ్యాజిక్ చేయమని మ్యూజిక్ డైరెక్టర్ ఓపీ నయ్యర్‌ను కోరాడట షమ్మీ. 'ఇప్పటికే నిడివి పెరిగింది. కుదరదు' అన్నాడట నయ్యర్. చిన్నబుచ్చుకున్న షమ్మీ ఇదే విషయం రఫీ చెవిలో వేశాడు. 'నేను చూసుకుంటాలే' అన్న రఫీ.. 'చివరలో నా శైలిలోనేను పాడతాను.. బాగుంటే ఉంచండి. లేదంటే తీసేయండి' అని ఓపీ నయ్యర్‌ను ఒప్పించాడట. షమ్మీ బాడీలాంగ్వేజ్ కి తగ్గట్టుగా పాట చివర్లో 'తారీఫ్ కరూ క్యా ఉసికీ..' అంటూ డిఫరెంట్ డైనమిక్స్‌తో పదిమార్లు పలికాడు. షమ్మీ కపూర్ ఆనందంతో 'తారీఫ్ కరూ..' అంటూ రఫీసాబ్‌కు సలామ్ చేశాడు.